నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి

శాంపిల్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 24 : గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలకు జీసీసీ ద్వారా సరఫరా చేసే నిత్యావసరాలను శాంపిల్స్‌తో మంగళవారం సరిచూశారు. సుమారు 20రకాలకుపైగా సరుకులు గతం లో సరఫరాదారులు ఇచ్చిన శాంపిల్స్‌తో ప్రస్తుతం సరఫరా చేసే సరుకులను సరిచూశారు. జీసీసీ గోదాం వద్ద బ్రాంచి మేనేజర్ దేవ్ సరుకుల ప్రదర్శన చేపట్టారు. అన్ని రకాల సరుకులను అధికారులు పరిశీలించారు. వేలం నిర్వహించే సమయంలో చూపించిన నమూనా సరుకు లు, ప్రస్తుతం సరఫరా చేస్తున్న సరుకులు ఒకే మాదిరిగా ఉన్నాయా? లేదో? అని పరిశీలించారు. సబ్బులు, నిత్యావసరాలు, మసాలాలు ఇలా సుమారు 20కుపైగా సరుకులను జీసీసీ ద్వారా పాఠశాలకు సరఫరా చేస్తున్నారు. అయితే చింతపండు నా సిరకంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఏటీడీవో క్షేత్రయ్య తెలిపారు. చింతపండు వాపస్ చేసి నాణ్యమైన సరుకును సరఫరా చేయాలని జీసీసీ అధికారులకు క్షేత్రయ్య సూ చించారు. ఈ సందర్భంగా క్షేత్రయ్య మా ట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన బా ధ్యత అందరిపై ఉందన్నారు. నాణ్యమైన సరుకులను జీసీసీ సరఫరా చేయాలని ఆయన కోరారు. జీసీసీ మేనేజర్ దేవ్, గురుకుల, బాలుర, బాలికల పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెచ్ఎం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మడే నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ, విమల, మనోజ్‌కుమార్, సతీశ్, సమ్మయ్య, రామదా సు, గోదాం ఇన్‌చార్జి టీ పరిపూర్ణాచారి పాల్గొన్నారు.

బిల్ట్ కార్మికులకు న్యాయం చేయాలి

మంగపేట, సెప్టెంబర్ 24 : కమలాపురం బిల్ట్ కార్మికులకు న్యాయబద్ధంగా రావాల్సిన వేతనాల చెల్లింపు ప్రక్రియలో న్యాయం చేయకపోతే కార్మిక జేఏసీ నాయకులపై కేసు పెట్టి, న్యాయపోరాటానికి దిగుతామని పలువురు సీనియర్ కార్మికులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ తమ సమస్యలు ఏకరవు పెట్టారు. పరిశ్రమ ఆగిపోయాక తాము వేతన సెటిల్‌మెంట్ ప్రక్రియ కోసం అనేక విధాలుగా శాంతియుత పోరాటాలు చేశామని గుర్తు చేశారు. అయితే కార్మిక జేఏసీ నాయకులు తమను తప్పుదోవ పట్టించి వేతనాల సెటిల్‌మెంట్ ఆశాజనకంగా జరుగకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుని ఖాతాలో రూ.7లక్షలు పడుతాయని ఆశ చూపి కార్మికులను హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌కు పిలిపించుకొని సాయంత్రం వరకు కూర్చోబెట్టి తమ సంతకాలు తీసుకున్నారని వాపోయారు. ఆ తరువాత కార్మికుల ఖాతాల్లో రూ.2లక్షలు మాత్రమే పడ్డాయని తెలిపారు. వేతన సెటిల్‌మెంట్ సమస్యపై ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కేసు వేసిన సమయంలో ఖర్చుల కోసమని ఒక్కో కార్మికుని వద్ద రూ.వెయ్యి చొప్పున వసూలు చేసిన కార్మిక జేఏసీ నాయకులు ఆ తరువాత కేసును ఎందుకు ఉపసంహరించుకున్నారో తెలుపాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు తమను కుట్ర పూరితంగా తప్పుదోవ పట్టించినట్లు ఆరోపించారు. తమకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ వేతనాలు, గ్రాట్యుటీ ఇప్పించకపోతే 12మంది కార్మిక జేఏసీ నాయకులపై కేసు వేస్తామన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్మికులకు జరిగిన ఈ అన్యాయంపై స్పందించాలని కోరారు. సమావేశంలో కార్మికులు బలిజ రాజేందర్, తాటికొండ వెంకటేశ్వర్లు, నరం రాజయ్య, ఒడిచర్ల వెంకటమల్లు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా బాబూరావు

రేగొండ, సెప్టెంబర్ 24 : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ప్రణాళిక అధికారి బాబూరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారిగా పని చేసిన సామ్యేల్ పదోన్నతిపై బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాబూరావును నియమించారు. ఆయనకు ఇన్‌చార్జి ఎంపీడీవో రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు స్వాగతం పలికారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-326335

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME

★I, Velpula Chandu Sai S/o Velpula Veera Swamy R/o 7-1-360/48, Padmakshi Colony, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.G. Declare that I changed my name from **VELPULA CHANDU SAI** to **VELPULA PREM CHANDU.**
NTW-000

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAYYUM,** S/o. **MOHAMMED SHAIK AHMEED,** R/o. H.No.11-23-768, L.B. Nagar, Kamini Beedi Function Hall, Warangal - 506002, Telangana, India have changed my father name from **AHMAD** to **MOHAMMED SHAIK AHMEED** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAJA KHAMRODDIN** S/o **MOHAMMED AHMED MOHIUDDIN,** R/o H.No. 9-3-40, Charbowli, Girmajipet, Warangal City & District -506002, T.S., India have changed my name to **MOHAMMED KHAJA KHAMRUDDIN** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **BILAL MOHIUDDIN** S/o **MOHAMMAD SULTAN MOHIUDDIN** R/o H.No.13-3-16, Phatak Street, Matwada, Warangal - 506002, T.S., India have changed my name to **MOHAMMED BILAL MOHIUDDIN** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

చిన్న కాళేశ్వరం భూ సేకరణ పనులు పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ శర్మ
- కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష

మినీస్టేడియం స్థల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కాటారం, సెప్టెంబర్ 24 : చిన్న కాళేశ్వరంప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే, విద్యుత్తు, అటవీ శాఖ అధికారులతో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ కింద కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మందిరం, ఎర్రవీరాపూర్, కొత్త చెరువులకు నీటి సరఫరా అవుతుందని చెప్పారు. చెరువుల అభివృద్ధి కోసం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. మొదటి దశ పంప్ హౌస్‌లో విద్యుత్ సరఫరా పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణ జరుపుతున్న మండలాల్లో సర్వేయర్లను నియమించాలన్నారు. ఇప్పటికే పంట కాల్వల నిర్మాణ పనులు పూర్తి అవుతున్నందున త్వరలో ట్రయల్ రన్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని తిమ్మనకుంటలో కేటాయించిన మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. 5.20 ఎకరాలు స్థలం క్రీడా ప్రాంగణం కోసం కేటాయించగా కొంత భాగం ఆక్రమణకు గురైందని పలువురు ఫిర్యాదు చేయగా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కాటారం మార్కెట్ యార్డ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇరిగేషన్ ఈఈ యాదగిరి, భూ సేకరణశాఖ ప్రత్యేక సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నాగరాజు, జిల్లా క్రీడ ల అధికారి జయపాల్‌నాయక్ పాల్గొన్నారు.

పరిహారం అందించాలని కలెక్టర్‌కు రైతుల వినతి

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా భూములు కోల్పోయిన తమకు పరిహారం అందించాలని కలెక్టర్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు. పరిహారం అందించిన తర్వాతనే పనులు నిర్వహించాలని రైతులు బలరామ్, రాజయ్య, వెంకటస్వామి, రాజు, బాపు, తదితరులు డిమాండ్ చేశారు. మండలంలోని చెరువులు, తిమ్మనకుంట స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత చల్ల నారాయణరెడ్డి, మండలాధ్యక్షుడు బండం మల్లారెడ్డి, నాయకులు స్వామి యాదవ్, అర్జయ్యలు వినతి పత్రం ఇచ్చారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మండలంలోని అన్ని చెరువులకు నీరందించడంతో పాటు ముఖ్యమైన చెరువుల వద్ద మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని కోరారు.

కాళేశ్వరంలో దేవాదాయశాఖ కమిషనర్ పూజలు

పూజలు చేస్తున్న కమిషనర్ హనుమంతరావు

కాళేశ్వరం, సెప్టెంబర్ 24 : కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఈవో మారుతి ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. పార్వతి అమ్మవారి దర్శనం అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఈవో మారుతి స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. కాగా, కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కాలసర్ప పూజలు నిర్వహించారు.

రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచాలి

తాడ్వాయి, సెప్టెంబర్ 24 : రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, ఎంత మేరకు అమ్మకాలు చేశారు...? ఎంత నిల్వ ఉన్నాయి..? వంటి అంశాలపై రికార్డులను పరిశీలించారు. కాటాపురం, పీఏసీఎస్ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని, నకిలీ పురుగు మందులు, విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి షాప్‌లో రికార్డులు తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

డెంగ్యూ కేసు నమోదుతో వైద్యశాఖ అప్రమత్తం

మహదేవపూర్, సెప్టెంబర్ 24 : మండలంలోని అంబట్‌పల్లిలో ఇటీవల డెంగ్యూ కేసు నమోదవడం, బెగ్లూర్‌లో విష జ్వరంతో ఓ యువకుడు సోమవారం మృతిచెందడంతో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంగళవారం సబ్ యూనిట్ ఆఫీసర్ రమేశ్ ఆధ్వర్యంలో జ్వర పీడితుల ఇండ్ల పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్యం తీసుకోవాలని వివరించారు.

అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 24 : జిల్లాలో సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్)లో విద్యనభ్యసిస్తున్న అభ్యర్థులు ప్రభుత్వం ఇచ్చిన తత్కాల్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించని టెన్త్ అభ్యర్థులు రూ.500, ఇంటర్ అభ్యర్థులు రూ.వెయ్యి రెగ్యులర్ ఫీజుతో పాటు తత్కాల్ ఫీజు కలిపి సెప్టెంబర్ 26 వరకు స్టడీ సెంటర్లో చెల్లించవచ్చన్నారు. అక్టోబర్ 3 నుంచి పరీక్షలు మొదలవుతాయన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 24 : న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో 28వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణబాబు అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆయన న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గానికి అలవాటు పడాలన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీస్ స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూనూరి సురేశ్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఏదులాపురం శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రావు, రఫీక్, భూక్యా రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థి ఎంపిక

ఆకాశ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 24 : మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి బొడ్డు ఆకాశ్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ స్టేట్ జూనియర్స్ అథ్లెటిక్స్‌లో జావెలిన్ త్రో విభాగంలో పాల్గొని చాంపియన్ షిప్ సాధించి గోల్డ్ మెడల్ తీసుకున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిపిన ఎంపికలో జాతీయ స్థాయి పోటీలకు ఆకాశ్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆకాశ్‌ను పాఠశాలలో అభినందించారు. పీడీ పృథ్వీరాజ్, అధ్యాపకులు శ్రీరాములు, కుమారస్వామి, గోపాల్‌రావు, వీరన్న జైపాల్, కృష్ణ అభినందించిన వారిలో ఉన్నారు.

'జీడి వాగుపై బ్రిడ్జి నిర్మించాలి'

మంగపేట, సెప్టెంబర్ 24 : మండలంలోని కమలాపురం–ఏటూరునాగారం మధ్య ప్రవహిస్తున్న జీడివాగుపై ఉన్న పాత కాజ్‌వేను తొలగించి, కొత్తగా వంతెన నిర్మాణం చేపట్టాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడారు. దశాబ్దాలుగా జీడివాగుపై వంతెన లేక వర్షాకాలంలో వాగు ప్రవాహం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇక్కడ వంతెనను నిర్మిస్తే ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు అర్థం చేసుకొని వంతెన నిర్మించేదిశగా చర్యలు చేపట్టాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

జర్నలిస్టులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్సై

వెంకటాపూర్, సెప్టెంబర్ 24 : రామప్ప జర్నలిస్టు సొసైటీ సభ్యులు పాలంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం వేసుకున్న గుడిసెలను మంగళవారం రెవె న్యూ అధికారులు తొలగించే ప్రయత్నం చేయగా జర్నలిస్టులు వెంకటాపూర్–పాలంపేట రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సొసైటీ అధ్యక్షుడు బేతి సతీశ్ మాట్లాడుతూ గుడిసెలు వేసుకున్న స్థలానికి ప్రభుత్వం పట్టాలు అందజేయాలని మంత్రి సీతక్క తోపాటు కలెక్టర్, తహసీల్దార్లకు గతంలో వినతిపత్రాలు అందజేశామన్నారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు గుడిసెలను తొలగించడం సరికాదని అన్నారు. జర్నలిస్టుల ధర్నా విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ సదానందం, ఎస్సై జక్కుల సతీశ్ పాలంపేటకు చేరుకొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వగా జర్నలిస్టులు ధర్నా విరమించారు. ఈ ధర్నాలో జర్నలిస్టులు దేశిని మహేందర్, గోరంటాల విజయ్, తీగల యుగేంధర్, గంగిశెట్టి రాజేందర్, కేతిరి భిక్షపతి, అలుగొండ రమేశ్, మునిగాల రాజు, బానోత్ యోగి, దేశిని వినిల్, ఆకుల రామకృష్ణ, ఎనగందుల శంకర్, దండపెల్లి సారంగం, గట్టు ప్రశాంత్, బీరెల్లి రమేశ్, పిల్లలమర్రి శివ, రాము ఉన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

మంగపేట, సెప్టెంబర్ 24 : పర్యావరణం, ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో తగిన అవగాహన పెంచాలని జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లయ్య, అధికారులు పిలుపునిచ్చారు. మండలంలోని కమలాపురం జడ్పీ హైస్కూల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు పంచాయతీ సిబ్బంది, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని నినాదాలు చేశారు. దీనికి ముందు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో భద్రు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోఎంపీవో శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి అరుణ్, జ్వాలా ట్రస్టు ప్రధాన కార్యదర్శి, జనవిజ్ఞాన వేదిక హెల్త్ విభాగం కన్వీనర్ మునిగాల రాకేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, జగదీష్, ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, లావణ్య, నర్సింహారావు, నాగలక్ష్మి, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జేఏసీ కార్యవర్గ సమావేశానికి తరలిన టీఎన్‌జీవోలు

జేఏసీ సమావేశంలో పాల్గొన్న ములుగు నాయకులు

ములుగు, సెప్టెంబర్24, (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం హైదరాబాద్‌లో జరుగగా ములుగు జిల్లా టీఎన్‌జీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకొని పెండింగ్ సమస్యలపై విస్తృత స్థాయి చర్చ నిర్వహించి 44అంశాలపై చేసిన తీర్మానాల్లో ములుగు జిల్లా నుంచి పాల్గొన్నట్లు తెలిపారు. సమావేశానికి హాజరైన వారిలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్యా లాల్‌నాయక్, సిటీ యూనిట్ కార్యదర్శి ప్రదీప్, వెంకటాపురం యూనిట్ అధ్యక్షుడు వేణు, ఏటూరునాగారం యూనిట్ కార్యదర్శి అశోక్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమేశ్, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు సునీత, జిల్లా కన్వీనర్ సరోజ, టీఎన్‌జీవో యూనియన్ జాయింట్ సెక్రటరీ శ్రీవాణి, కార్యవర్గ సభ్యులు అనిల్‌కుమార్, మువిన్‌కుమార్, సాదిక్ ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సైల పాత్ర కీలకం

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

ఎస్పీ కిరణ్‌ఖరేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న శిక్షణ ఎస్సైలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 24 : సమాజంలో పోలీస్ విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, ఎస్సైలు అంకితభావంతో పనిచేసినప్పుడే విధులకు సార్థకత ఉంటుందని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. శిక్షణలో భాగంగా జిల్లాలోని 11 పోలీస్ స్టేషన్లలో పని చేసేందుకు మంగళవారం ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రత్యేకత చాటుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగంలో ఎన్నో కఠిన పరిస్థితులు, సవాళ్లు ఉంటాయని, వాటన్నింటిని సమర్థంగా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీవైఎస్‌వోను కలిసిన అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు

డీవైఎస్‌వోకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 24 : జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి లావుడ్య జైపాల్ నాయక్‌ను మంగళవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జాగరి అజయ్ యాదవ్, ఎస్‌జీఎఫ్ క్రీడల జిల్లా కార్యదర్శి రమేశ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు సాంబమూర్తి, బాణాల దేవేందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

మల్హర్, సెప్టెంబర్ 24 : తాడిచెర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ విజయాదేవి, ప్రోగ్రాం అధికారి రవీందర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం పెంపొందుతుందన్నారు. అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, నరేశ్, భరత్‌రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

ప్రజలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య

ములుగురూరల్, సెప్టెంబర్ 24 : ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం రాయినిగూడెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అబ్బాపురం, బాణాలపల్లి, కుమ్మరిపల్లి, శ్రీరాములపల్లి గ్రామాల్లో వైద్యులు వైద్య శిబిరాలను నిర్వహించిన వైద్యశిబిరాలను అప్పయ్య పరిశీలించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరాల్లో 363మందికి వైద్య పరీక్షలు చేసి 16 మంది జ్వరపీడితులను గుర్తించి మందులు అందజేశామని అన్నారు. ఆయన వెంట వైద్యులు రణధీర్, ప్రసాద్, ఏఎంవో దుర్గారావు, గ్రామస్తులు నల్లిల ఆనందం, కైదిరి మొగిలి, నాగు బాపురావు, చదువు రాంరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆరెందుల కుమారస్వామి, జీపీ కార్యదర్శి యాదవరాజు, ఆశలు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గణపురం : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. అనంతరం బుద్దారంలోని సబ్ సెంటర్‌ను పరిశీలించారు.

27న అగ్నిపథ్ స్కీమ్‌పై అవగాహన సదస్సు

కృష్ణ కాలనీ, సెప్టెంబర్ 24 : అగ్నిపథ్ స్కీమ్‌పై ఈ నెల 27న కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహించన